## రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలి

- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి - హాత్ హాత్ సే జోడో యాత్ర సన్నాహక సమావేశం



జోడో యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జీఎంఆర్, మహిళా నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాత్ హాత్ ఏ జోడో యాత్రలో మహిళలు పాల్గొని రాహుల్ గాంధీ సందేశాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ హాత్ సే జోడో యాత్ర సన్నాహక సమావేశానికి జిఎంఆర్ హాజరై మాట్లాడారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి జోడో యాత్ర కరపత్రాలు, డోర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్,సంజీవ్ ముదిరాజ్, డీసీసీ ప్రచార కార్యదర్శి బెనహర్,పార్టీ పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, సీనియర్ నాయకుడు సిరాజ్‌ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.



జోడో యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జీఎంఆర్, మహిళా నాయకులు


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## గజవాహనంపై వెంకటేశ్వరస్వామివారి దర్శనం..

- మన్యంకొండలో వైభవంగా స్వామివారి గజవాహనసేవ
- అలంకరణలో భక్తులకు స్వామివారి దర్శనం

**దేవరకద్ర,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామివారి గజవాహనసేవను అంగరంగా వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి స్వామివారి వివిధ సేవలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాల 3వ రోజు ఈ విధంగా గజవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.



మన్యంకొండలో గజవాహనంపై వెంకటేశ్వరస్వామివారు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో బ్రహ్మోత్సవాల గజవాహనసేవ సందర్భంగా స్వామి వారు గజవాహనంపై ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భావి భారతపౌరులే.. దేశ సంపద..

**ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన..**

**మార్పుకు నాంది మన ఊరు మన బడి..**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో మొదటిసారిగా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంత్రిరి పూలమొక్కతో ఆహ్వానించారు. నూతన కలెక్టర్ మండలంలో మన ఊరు మనబడి కంటి వెలుగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రూ.25లక్షలతో ఆధునికరించి సకల సౌకర్యాలను విద్యార్థులకు అందజేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులకు ప్రశ్నలు వేసి సామాధానాలు రాబట్టి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూనే నేటి బాలలు భావి భారత పౌరులే దేశ సంపదగా అభివర్ణించారు. చిన్నారుల భవిష్యత్ సంపద భవి పౌరులుగా తీర్చిదిదదడమే ఉపాధ్యాయులు ధ్యేమని అని అన్నారు. జ్ఞానవంతులైతే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన వారు ఉంటే భౌతిక సంపదను వారి మేధస్సు నుండే వారు సృష్టిస్తారని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 25వేల పైచిలుకు బడులకు మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 183 పాఠశాలను మొదటి విడతలో మరమ్మత్తులు చేపటట్టడానికి రూ.80కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే అద్భుతాలు జరుగుతాయని తెలిపారు. గతంలో శిథిలావస్థలో ఉన్న బడులను మన ఊరు మన బడి



మన ఊరు మనబడిలో భాగంగా పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి

కార్యక్రమంలో అవసరమైన 12 పనులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలకు కొత్త అని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమ ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో దేశంలో విద్యార్థులకు నాణ్యవంతమైన విద్యను అందించంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందని తెలిపారు. ఆహ్లాదకరమైప వాతావరణంలో పౌష్టికాహారం అందించి విద్యాబోధన చేస్తే విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతవంతమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. గతంలో ప్రభుత్వ పాఠశాలకు ఆదరణ లేకపోవడంతో తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించాలనిఆలోచనతో అటువైపు మొగ్గినట్లు తెలిపారు. కష్టపడిన సంపాదన అంతా పిల్లల విద్యకు వైద్యానికి ధార పోయడం వలన తల్లిదండ్రులు ఆర్థికంగా చితికి పోతున్నారని పేర్కొన్నారు. అలాంటి దుస్థితి నుండి విముక్తి కల్పిస్తే ప్రజలకు ఖర్చు ఆదా అవుతాయని సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నరని అన్నారు. మన ఊరు మన



శిలఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి నిరంజన్ రెడ్డి

బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై టీచర్స్ ఉంటారని గుర్తు చేశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కార్పోరేట్ విద్యా సంస్థలకు పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కేజీబీవీ పాఠశాలల్లో నాణ్యవంతమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలు ఆశించిన దారిలో మళ్లించే దిశగా పని చేయాలని సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ఆధునికరించిన కమ్మరి గోపిని శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి చైర్మెన్ లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు ఉపసర్పంచ్ యాదగిరి, డీఈఓ రవీందర్, తహసిల్దార్ భానుప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీటీసీ లు ఆశాజ్యోతి, శ్రీవాణి, ఎంఈఓ ఉషారాణి, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గులాభీమయమైన జడ్చర్ల పట్టణం..

- 993మంది రక్తదానం చేయడం అభినందనీయం
- అభిమానానికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, శ్రేణులు
- సీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వికలాంగులకు స్కూటీల పంపిణీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** వందలాది అభిమానులు, పార్టీ శ్రేణులు, పట్టణ ప్రజల నడుమ జడ్చర్ల శాసనసభ్యుడు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తబస్టాండ్ ఫ్లైఓవర్ నుంచి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఫ్లైఓవర్ వద్ద భారీ క్రేన్ సాయంతో గజమాలలతో సత్కరించారు. గంజిలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ర్యాలీగా చేరుకొన్నారు. రక్తదానం శిబిరం వద్ద అభిమానులు, పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ఎమ్మెల్యేతో ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు.



గజమాలతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సత్కరిస్తున్న టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

మార్కెట్ యార్డు జనాలతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా జడ్చర్ల గంజి మార్కెట్ యార్డులో సీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులు మధ్య భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా



జడ్చర్లలో ర్యాలీగా బయలు దేరిన టీఆర్ఎస్ శ్రేణులు

ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తన పుట్టిన రోజు సందర్భంగా గత 18ఏండ్లుగా నిరంతరంగా రక్తదానం చేస్తూ మరొకరికి ప్రాణ దాతలుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ ఏడాది 993 రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నిరుపేదలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10మంది వికలాంగులకు స్కూటీని అందజేశారు. తన జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు

అభిమానులు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల పట్టణం గులాబీమయంగా మారింది. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్యం గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి కింద పూర్తయిన పాఠశాలల ప్రారంభానికి సిద్ధం చేయాలి...

- కంటి వెలుగు పథకం కింద వైద్య శిభిరాలకు వచ్చేలా ప్రజలను చైతన్యం చేయండి
- తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు స్థలాలను గుర్తించాల్సిన చోట
- తక్షణమే గుర్తించాలి, క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలి
- పోడు భూముల కింద గుర్తించిన వారికి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశం



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మన ఊరు మన బడి కింద జిల్లాలో చేపట్టిన పాఠశాల పనుల వేగాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నూతన కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మన ఊరు మనబడి కింద 291 పాఠశాలలను చేపట్టడం జరిగిందని, వీటిలో మొదటి విడత 32 మోడల్ పాఠశాలలను చేపట్టామని, గడిచిన 2 రోజుల్లో 4 పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ పనులన్ని పూర్తయిన పాఠశాలలను ప్రారంభానికి సిద్ధం చేయాలని, సంబంధిత శాసన సభ్యులతో సమయం తీసుకుని ప్రారంభానికి ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం రెండు పాఠశాలలైనా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సివిల్ పనులు పూర్తయిన చోట పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఇఓలను ఏరోజు కారోజు జనరేట్ చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులన్నింటిని వేగవంతం చేసి ఈ విద్యా సంవత్సరం చివరి నాటికి మొత్తం 291 పాఠశాలలను ప్రారంభించాలని ఆదేశించారు. కంటి వెలుగుపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ కంటి వెలుగు శిబిరాలకు ప్రజలు వచ్చే విధంగా మొబిలైజేషన్ చేయాలని జిల్లా సంక్షేమ అధికారి, డిపిఓ, డిఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. కాగా ఇంటి వెలుగు కింద - మిగతా2లో..

## ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం వేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించి స్యాండ్ కమిటి సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుకను మన ఇసుక మన వాహనం వెబ్‌సైట్‌లో బుక్ చేసుకునేటట్లు ప్రజలలో బాగా అవగాహన కల్పించాలని అప్పుడే అక్రమ ఇసుకను నివారించవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గృహ నిర్మాణాలకై చాలామంది ప్రజలు మన ఇసుక వాహనంలో బుక్ చేసుకోవడం జరిగిందని వారికి అదేరోజు లేదా మరుసటి రోజు ఇసుక చేరే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పోలీసుల సహకారంతో రెవెన్యూ సిబ్బంది కలిసి ఇసుకను ఇంకా కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే వర్కుర్, నాగిరెడ్డిపల్లి, ఇంగల్‌చేడ్ ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతోందన్నారు. ట్రాక్టర్, టిప్పర్‌ల ద్వారా అక్రమంగా ఇసుక తరలించే వారిపై జరిమానాలు, కేసులు విధించాలని సూచించారు. ఇంకా కొన్ని మండలాల్లో ఇతర జిల్లాలో వాళ్ల ఇసుకను అక్రమంగా తరలించడం జరుగుతుందని వాటిని అరికట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు కలిసి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, మైన్స్ ఎడి విజయ్‌కుమార్, గ్రౌండ్ వాటర్ ఈఈ పీఆర్, మాగనూరు, మక్తల్, ధన్వాడ, కొత్తపల్లి, తహసిల్దార్, సిఐలు, ఎస్సైలు, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అద్భుతంగా సాగుతున్న కంటి వెలుగు..

**కొండేరులో కంటి వెలుగును ప్రారంభించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్**



మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం



కలెక్టర్‌తో చర్చిస్తున్న మాజీ ఎంపి మంద జగన్నాథం



కంటి వెలుగును ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, మాజీ ఎంపి మంద జగన్నాథం

**ఇటిక్యాల,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** తెలంగాణలో అద్భుతమైన కంటి వెలుగు రెండవ విడత కొనసాగుతుందని విదేశాలలో కూడా ఇలాంటి కంటి వెలుగు కార్యక్రమం అమలు కావడం లేదని ప్రైవేట్ కంటే ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు మేలని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశపు వేదికలో ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ గతంలో తాను ఎంపిగా పని చేస్తున్న సమయంలో పార్లమెంట్ ఆరోగ్య కమిటీలో సభ్యులుగా ఉండి ఆరోగ్య రంగంపై విదేశాలలో కూడా పర్యటించే వారమని ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణను వెనుకబాటుకు గురి చేశారని ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 8 ఏళ్లగా తెలంగాణగా సంపద పెరిగి అభివృద్ధిలో దూసుకుపోతుందని తాగు,సాగునీరు, పింఛన్లు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి మంచి పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం గ్రామాలలోని కొనసాగుతుందని ఇలాంటి పథకం ముఖ్యమంత్రి మంచి మనసుతో కంటి వెలుగును చేపట్టి పేద వర్గాలకు కంటిచూపు ఇవ్వడం, అలాగే మంచి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రవేట్ కంటి ఆసుపత్రుల కంటే ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం కూడా అద్భుతంగా ఉందని ఇక్కడ కూడా అలాంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని మరికొందరికి శస్త్ర చికిత్సలు చేయడానికి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి వ్యక్తి కంటిచూపు కలిగి ఉండడం భగవంతుడు ఇచ్చిన వరమని అదేవిధంగా మంద శ్రీనాథ్ ఆధ్వర్యంలో జయశ్రీ మెమోరియల్ ట్రస్టుద్వారా అలంపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డా. సాయిబాబా ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా చేయించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గ్రామాలలో చేపడుతుందని 18 ఏళ్లుపైబడిన వారంతా ప్రతి ఒక్కరు కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వారికి ఇక్కడే ఉచితంగా రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే మరికొందరికి అద్దాల కోసం ఆన్‌లైన్ వారి వివరాలను నమోదు చేసి అద్దాలు వచ్చిన తర్వాత వైద్య సిబ్బంది వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొండేరు గ్రామంలో మన ఊరు మన బడి ద్వారా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని వీటిద్వారా విద్యార్థులకు పాఠశాలలో సకల వసతులతో కార్పోరేట్ - మిగతా4లో..

## మన ఊరు- మనబడి పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మన ఊరు మన బడి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తి అయిన పాఠశాలల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో బెంచీలు, బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు పూర్తి చేయాలన్నారు. ఏవైన సమస్యలు ఉంటే తెలపాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద చేపట్టిన పాఠశాలల పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని షాంక్షన్ అయిన పనులను పూర్తి చేయాలన్నారు. వాటిపై పూర్తి నివేదిక అందజేయాలన్నారు. పాఠశాలల పెయింటింగ్ పనులు ఇతర పనులను ఆలస్యం చేయకుండా సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31నాటికి జిల్లాలోని 150 పాఠశాలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. రూ.30లక్షల లోపు రూ.30లక్షల పైబడిన పాఠశాలల నిర్మాణాల గురించి తెలుసుకున్నారు. పాఠశాలల్లో చెట్లు పెంచి గ్రీనరీ పెంచాలన్నారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఈఈ, డీఎఫ్ఓ, అధికారులు పాల్గొన్నారు.

## భూ నష్ట పరిహారం అందించాలని
## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి భూ నిర్వాసితులు

**వెల్దండ, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**కేఎల్ఐలో భూములు కోల్పోయిన వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు చెర్క రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భూ నష్ట పరిహారం తర్వితగతిన అందించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భూ నిర్వాసితులకు త్వరలోనే నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తానని, గతంలోనే సీఎం కేసీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి వివరించానన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని పోతులమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆల రఘుపతిరెడ్డి జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అదేవిధంగా భూత్పూర్ మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులకు మున్సిపల్ ఛైర్మన్ ఎస్. బస్వరాజ్‌గౌడ్ ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ, గ్రామ ఎంపిటిసి, మాజీ ఎంపిటిసి రమేష్ చందర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్ బోయిని కృష్ణయ్య,వార్డు సభ్యులు బోల ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బగ్గి బాలరాజు, కోట్ల రాములు, గుద్దేటి వెంకటయ్య, యూత్ అధ్యక్షులు కనెమోని కేశవులు, సనమండ్ల ఎల్లేష్‌కుమార్, టి. శ్రీను, భాషానాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గార్లపాడులో వైభవోపేతంగా శివస్వాముల మహా పడిపూజ

**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో శుక్రవారం శివస్వాముల గురుస్వామి కానాయపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో శివస్వాముల మహా పడిపూజ కార్యక్రమం ఎంతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామి వారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది మెట్ల పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి పూజా కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. స్వామివారికి పంచామృతాభిషేకం చేసి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శివస్వాముల పాటలతో, కీర్తనలతో గార్లపాడు గ్రామమంతా శివనామస్మరణతో మారుమోగిపోయింది. శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తజనం హరి ఓం అంటూ శ్రీశైలంలో వెలసిన శివున్ని కొలిచారు. శివస్వాముల మహా పడిపూజ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. చుట్టు పక్కల గ్రామాల శివస్వాములు మహాపూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో శివస్వాముల గురుస్వాములు హోటల్ యాదయ్య, పాండునాయక్, రాంరెడ్డి, వినోద్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరం విజయవంతం...

**వెల్దండ, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ కొరకు శుక్రవారం పశువైద్య శాఖ ఆధ్వర్యం లో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైసయ్యతో కలిసి పశువైద్యాధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించి టీకాలను అందించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్యాంసుందర్ మాట్లాడుతూ బ్రుసెల్లా టీకా వేయించడం వల్ల దూడలకు జీవితాంతం రక్షణ ఉంటుందన్నారు. 4 నెలల నుంచి సంవత్సరం లోపు ఆడ దూడలకు బ్రుసెల్లా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన మలికేడి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మలికేడి యాదయ్య సహర బ్యాంక్‌లో పనిచేయడంతో తోటి మిత్రుడు కుటుంబాన్ని ఆదుకోవడానికి సహచర ఉద్యోగులు ముందుకొచ్చి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్యకు శుక్రవారం అందించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహ్మా,సెక్టర్ మేనేజర్,సహార బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు మురళీధర్, శ్రీనివాస్, మైస య్య, బాలాజీ అలాలుద్దిన్ ఉన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ

**కల్వకుర్తి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తలకొండపల్లి మండల జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 136 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను శుక్రవారం ఉప్పల ట్రస్ట్ సభ్యులు అందించారు.ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల వెంకటేష్ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు అమోఘమని కొనియాడారు. ఉప్పల వెంకటేష్‌కు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, ప్రైవేటు ఆసుపత్రుల బాధిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు శశికుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు దివాకర్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాండు, పుష్పలత, ఉమాదేవి, తిరుపతమ్మ, శ్రావణి, జంగయ్య, గ్రామస్తులు ఉన్నారు.



## శ్రీకాంత్‌యాదవ్‌కు బీఆర్ఎస్ నేతల ఘనసన్మానం

**దేవరకద్ర,ఫిబ్రవరి03 ప్రభాతవార్త:**దేవరకద్రలో గురువారం రాత్రి యంపీపీ రమాదేవి భర్త, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌ను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,నాయకుడు ఉప్పరిసత్యంల అధ్వర్యంలో ఈ సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువకప్పి పూలమాలతో సత్కరించారు. అలాగే స్థానిక పోస్టాఫీస్ కూడలిలో కూడ శీకాంత్‌యాదవ్‌కు ఘనసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కురుమయాదవలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణాసంచాను కాల్చారు. దేవరకద్ర మండలం నాగారంలో కూడ శ్రీకాంత్‌యాదవ్‌కు ఘనసన్మాన ం చేశారు. గ్రామస్థులు,తాండావాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**రూ.6612 ధర పలికిన కింటాల్ ఆముదాలు**

**దేవరకద్ర,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 11 కింటాళ్ళ ఆముదాలు రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6612 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6542 ధర పలికింది. అలాగే 12 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ కందులకు అత్యధికంగా రూ.7032 ధర పలికింది. అతితక్కువగా రూ.6989 ధర పలికింది. అలాగే 3 కింటాళ్ళ వేరుశెనగను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ వేరుశెనగకు అత్యధికంగా రూ.4619 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడమాడ గ్రామంలో రైతు వేదిక భవనంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు గల యువకుల నుండి ముసలివాళ్ల వరకు ప్రతి ఒక్కరు కంటి వెలుగులో కండ్లను పరీక్షించుకోవాలని అన్నారు. దృష్టిలోపం గలవారికి తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా చికిత్సలు అందించడంతో పాటు మందులను పంపిణీ చేస్తుందని అన్నారు. కంటి పరీక్షలకు వచ్చిన ప్రతి వ్యక్తి వివరాలను అంతర్జాలంలో నమోదు చేయాలని అన్నారు. కంటి పరీక్షలు చేసిన అనంతరం చూపులోపానికి తగినట్టు కళ్లజోడు అందజేస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యమ్రాన్ని దిగ్విజయం చేయాలని



కంటి వెలుగు రిజిస్టర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గ్రామస్తులకు తెలిపారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకున్న వారి వివరాలనను అడిగి తెలుసుకొని వారితో చరవాణిలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల అవసరాలు తీర్చే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ముసలి ఆడవారు పెన్షన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయ్ కుమార్ ను ఆదేశించారు. కంటి వెలుగు పరీక్షలకు వచ్చే వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ జీ, ఎంపీపీ కృష్ణా నాయక్, పీఏసీఎస్ ఛైర్మెన్ మురళీధర్ రెడ్డి, రైతుబంధు సమితి బంధు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, డీపీఆర్ఓ రషీద్, తహసిల్దార్ భాను ప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ వికాస్ యోజనతో కుల వృత్తులకు ఆధరణ..

### ప్రధాని నరేంద్రమోడీకి క్షీరాభిషేకం చేసిన విశ్వబ్రాహ్మణులు

**వెల్దండ, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**వికాస్ యోజనతో కుల వృత్తులకు ఆధరణ ఉంటుందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్యచారి, గెల్వలాచారిలు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి అమడదూరంలో ఉన్న విశ్వబ్రాహ్మణ వృత్తులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఈ నేపథ్యంలో పార్లమెంట్ 2023-24 బడ్జెట్ సమావేశంలో ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రి నిర్మలాసీతరామన్ ద్వారా ప్రధానమంత్రి విశ్వకర్మ కౌషల్ సమ్మాన్ వికాస్ యోజన పథకం ప్రవేశ పెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందని, ఈ పథకంతో ఆర్థిక స్వాలంభన కలుగుతుందని,



ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కుల వృత్తులను నైతికంగా పెంపొందించుకొని ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కుర్మిద్ద యాదగిరి, జంగయ్యయాదవ్, వెంకట్రాములు, విష్ణుగౌడ్, ఉమేష్, గణేష్, రాజేందర్‌రెడ్డి, రామాచారి, సత్యనారాయణచారి, చెన్నయ్యచారి, రామకృష్ణచారి, జంగాచారి, రాఘవాచారి, జగన్‌చారి, ప్రసాద్‌చారి, చెన్నయ్యచారి, కృష్ణమాచారితో పాటు తదితరులు ఉన్నారు.

## కమీషనర్ నవీన్‌మిట్టల్‌ను కొనసాగించాలని వినతి..

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ కమీషనర్, కార్యదర్శి నవీన్ మిట్టల్ ను కొనసాగించడానికి శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోజన విరామ సయమంలో కళాశాల ప్రిన్సిపల్ కు లెక్చరర్ లు వినతిపత్రవ అందజేయడం జరిగింది. వినతిపత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాస్తూ నవీన్ మిట్టల్ ఐఏఎస్ అతి తక్కువ కాలంలోనే ఇంటర్ విద్య కమీషనర్, కార్యదర్శిగా ఇంటర్మీడియట్ బోర్డుకు (ఎఫ్ఏసీ) గా పనిచేస్తూ రాష్ట్రంలో అతి ముఖ్యమైన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ భూపరిపాలన కమీషనర్ పదోన్నతిపై వెళ్లిని సందర్భంలో ఆయనకు అభినందనలు తెలియజేస్తూ నవీన్ మిట్టల్ ఇంటర్ విద్యలో అవినీతి పరులు, అక్రమార్కుల భరతం పట్టి పారదర్శకంగా ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు చేపట్టి ఈ ఆఫీస్ బయోమెట్రిక్ గత ఐదు



వినతిపత్రం సమర్పిస్తున్న కళాశాల అధ్యాపకులు

సంవత్సరాలలో జరిగిన బోర్డు మీటింగ్ తీర్మానంతో పరీక్ష పత్రాలను ఆన్‌లైన్ మూల్యాకంనంతో చేయడానికి ప్రక్రియ ప్రారంభించడంతో పాటు ఇంటర్మీడియట్ విద్యబలోపేతం కొరకు కృషిచేసి మరో పక్క ప్రభుత్వ గౌరవాన్ని పెంచి ఉద్యోగుల హక్కులపై సానుకూలంగా స్పందిస్తూ మరీ ముఖ్యంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుపై పని చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్యలో పలు సంస్కరణలు చేసిన నవీన్ మిట్టల్ ను ఇంటర్ విద్య కమీషనర్ కార్యదర్శి ఇంటర్మీడియట్ బోర్డుకు రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు కొనసాగించాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో జె.కురుమూర్తి, ఎం.శ్రీనివాస్, కృష్ణమూర్తి, సదయ్య, శ్రీధర్, వెంకటకృష్ణ, ఆశాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్లు ఉన్న పేదలకు ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలి..

**అమరచింత,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్లు ఉన్న పేదలలకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ షేక్‌చాంద్ పాషకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రతు సంఘం జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్, సీఐటీల జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఖాళీ స్థలం ఉండే రూ.3లక్షలు ఇస్తారని తెలిపారు.భావ్యలకాదని ఖాళీ స్థలం ఉన్న పేదలకు రూ.5లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే దుంపాయికుంటలో గుడిసెలు వేసుకున్న పేదలకు




తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీలో అప్రోల్ చేయాలని వారు అన్నారు. పట్టాలు పొందిన గుడిసెలు వేసుకున్నా దగ్గర విద్యుత్ నీటి సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, అనంతమ్మ, కాకి శ్రీను, బి.విష్ణు, టి.శ్రీను, సుధాకర్, రాములు, హనుమంతు, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఆది బసవన్న స్వామి ఆలయంలో
## గణపతి, కుమారస్వామి, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ట..

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెంకటాపురం వెళ్లే రహదారిలో ఉండే ఆది బసవన్న స్వామి ఆలయంలో శుక్రవారం శివలింగానికి నాగపడగ, దార పాత్ర, గణపతి, కుమార స్వామి, నవగ్రహాలు, విగ్రహాల ప్రతిష్ట చేయడంతో పాటు ఆలయ నలుమూలల నంది విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణంగా ప్రాచీన కాలంలో కేవలం శివాలయంలో మాత్రమే మనం నవ గ్రహాలను చూసే వాళ్లం కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ నవగ్రహాల ప్రతిష్ట జరుగుతోంది. ఇక అందుకే ఎవరైనా నవగ్రహాలకు పూజ చేయించాలని అనుకునే వారు వారికి దగ్గర్లో ఉన్న దేవాలయాలలో నవ గ్రహాలకు పూజ చేస్తూ ఉంటారు. భక్తులకు అనుకూలంగా ఉండడం కోసం ఆలయకర్తలు ఇలాంటి విగ్రహ ప్రతిష్టలు ఎక్కువగా చేయిస్తున్నారు. ముఖ్యంగా పెళ్లి కాని ఆడపిల్లలు, సంతానం కోసం ఎదురు చూస్తున్న దంపతులు గ్రహ దోషం ఉన్నవారు ఇలా ఎంతోమంది



హోమంలో పాల్గొన్న విగ్రహదాతల కుటుంబ సభ్యులు

నవగ్రహాలకు పూజ చేయించి ఫలితాలను పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని దాతలు సంబు నాగేష్, రంగస్వామి, కాశ్ల నారాయణ, మల్యాల వేణు, ఆర్.ఆనంద్ రాజు, బోడ బాలస్వా మి, చీర్ల శివసాగర్, ఎం.రాజేంప్రసాద్, శాంతభూషణ్, పిల్లి కండ్ల విష్ణు, సంబు రాజేష్, పి.శ్రీనివాస్, వసంతరావు, రామచంద్రయ్య, తాంబులం వినోద్, ఆంజనేయులు, తదితర కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతిష్ట కార్యక్రమం చేయడం జరిగింది. విగ్రహాల ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు శివ భక్తులు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### మన ఊరు మనబడి కింద పూర్తయిన
## పాఠశాలల ప్రారంభానికి సిద్ధం చేయాలి...

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ఇప్పటివరకు 72,975 మందిని పరీక్షించడం జరిగిందని, 9780 మందికి రీడింగ్ అద్దాలు ఇచ్చామని, 7620 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాను రెఫర్ చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.కృష్ణ వెల్లడించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 441 గ్రామ పంచాయతీలు, 224 హాబిటేషన్లకు గాను 333 జిపిలు, హాబిటేషన్లకు స్థలాలను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్కిన గ్రామపంచాయతీలు, హాబిటేషన్‌లలో తక్షణమే స్థలాలను గుర్తించాలని, ఈ విషయంలో తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని చెప్పారు. గ్రామంలో ఎక్కడ స్థలాలు లేనిచోట ప్రభుత్వ స్థలాలు లేదా పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలం చూడాలని, 249 క్రీడా ప్రాంగణాలు పూర్తికాగా వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. గ్రామాలలో యువజన సంఘాలను, యువకులు ఆసక్తి ఉన్నచోట నమోదు చేస్తే క్రీడా ప్రాంగణాలు ఉపయోగంలోకి వస్తాయని అన్నారు. పోడు భూములపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ పోడు భూములకు సంబంధించి గుర్తించిన అర్హులకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డా. వినోద్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డా. భాస్కర్ నాయక్, డిఆర్‌డిఓ యాదయ్య, డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనాబేగం, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా అటవిశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ చత్రునాయక్, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి:ఏఓ

**లింగాల,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి, తెగుళ్ల నుండి కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు యాసంగి పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు తెగులు, అగ్గి తెగులు ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రతిమ పాల్గొన్నారు.

## వైభవంగా మహాపడిపూజ..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో వందలాది మంది శివ స్వాముల నడుమ మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయంలో మల్లేశ్ శివస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాపడిపూజలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజలో శివస్వాములు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదానం

**డైరెక్టర్ అల్లె తిరుపతయ్యను సన్మానించిన ఆశ్రమ నిర్వాహకులు**

**రాజాపూర్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర ఆశ్రమంలో శుక్రవారం ఉమ్మడి బాలానగర్ మండల మార్కెట్ కమిటి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానసిక వికలాంగుల వృద్ధాశ్రమంలో అనాథలకు అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చిన డైరెక్టర్ అల్లె తిరుపతయ్యను ఆశ్రమ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాజాపూర్ ఉప సర్పంచ్ అల్లె శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, బోడ సత్యనారాయణ, బైండ్ల నర్సింలు, ఆవరాములు, నవీన్, పాలకొండ వెంకటయ్య తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తెలియజేసిన యువనేత అభిమన్యురెడ్డి**

**నవాబ్‌పేట,ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** జనహృదయ నేత, రాష్ట్ర మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అనంతరం భారీ ఎత్తున ర్యాలీగా బాదేపల్లి మార్కెట్ యార్డు వరకు తరలివెళ్లి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం జననేత లక్ష్మారెడ్డిని గజమాలతో, పూలమాలలతో, శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## జీన్గరాలలో ఘనంగా శివమహాపడిపూజ

**దేవరకద్ర,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో శుక్రవారం శివ మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడిమెట్లను అలంకరించి ఈ పూజను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో ఈ పూజను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో బాగంగానే గ్రామశివస్వాముల అధ్వర్యంలో అర్చకుడు నాగరాజు ఈ పూజను నిర్వహించారు. దీంతో గ్రామంలో శివనామస్వరణ మారుమొగిపోయింది. ఈ పూజతో జీన్గరాలలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజా మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,యంపీటీసీ సభ్యుడు తిరుపతయ్యలతో పాటు గ్రామానికి చెందిన, పరిసర గ్రామానికి చెందిన శివస్వాములు,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని
## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

**కంటిచూపు చాలా అవసరం డా.వంశీకృష్ణ**



**వీపనగండ్ల,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ, ఎంపీడీఓ కతలప్ప, ఏఎన్ఎం లు, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఇంటింటికి తిరిగి కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కథలప్ప మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాష్ట్రంలోని ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తూ అన్ని రకాల చికిత్సలు చేసి కంటి సమస్యలు లేని రాష్ట్రంగా చేయడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన జంగంరెడ్డిపల్లి జాతర ఉత్సవాలు



**గండీడ్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లిలో జాతర ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మాఘమాసంలో నిర్వహించడం సాంప్రదాయం. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. శుక్రవారం ఉదయం గణపతిపూజ, పుణ్యావాచనంతో బ్రహ్మోత్సవాలను ఆరంభించారు. ఈనెల3, 4, 5, 6 తేదీలలో బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. శుక్రవారం రాత్రిస్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం స్వామివారి కళ్యాణం అనంతరం అఖండ భజన, ఆదివారం తెల్లవారు జామున రథోత్సవం నిర్వహించనున్నారు. నాలుగు రోజుల పాటుసాగే ఈ జాతర మహోత్స వానికి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్, కర్ణాటక రాష్ట్రం, జిల్లాల నుంచి ప్రజలు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు గ్రామ సర్పచ్ తెలిపారు.

## మంత్రి సహకారంతోనే సబ్ రిజిస్టర్ కార్యాలయం స్థలం మార్పు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యలయ భవన నిర్మాణం స్థలం మార్పు అయిందని గుట్టల మధ్య రిజిస్ట్రేషన్ కార్యాలయం లేదని మరో చోట నిర్మాస్తారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు తెలిపారు. మెజారిటీ కౌన్సిలర్లు సూచన మేరకు ప్రజలకు అందుబాటులో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉంటుందని, అసెంబ్లీ సమావేశాల తరువాత మంత్రి నిరంజన్ రెడ్డి స్థలాన్ని ఎంపిక చేస్తారని వారు విలేకరులకు తెలిపారు. వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పై ఎలాంటి అవిశ్వాసం పెట్టలేదని వనపర్తి అభివృద్ధికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు పని చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండెం నాగన్న యాదవ్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, నందిమల్ల శ్యామ్, పాకనాటి కృష్ణ, నక్క రాములుయాదవ్, ఎల్ఐసీ కృష్ణ, సత్యం సాగర్, మంజుల గోపాల్ యాదవ్, శరవంద, జంపన్న, భాష నాయక్, రహీం, వినోద్, శివ పాల్గొన్నారు.

## 10వ తరగతి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్122మంది విద్యార్థులకు అందజేసిన జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్



విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేసిన దృశ్యం

**అడ్డాకుల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ఆల రఘుపతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తయారు చేయించిన 10వ తరగతి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ ను 122మంది విద్యార్థులకు జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కందూర్ రమేష్‌గౌడ్, కోఆప్షన్ ఖాజ గోరి, గ్రామ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ యాదవ్, బొద్దు రమేష్, మహేష్ యాదవ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఇందిరనగర్ కాలనీకి చెందిన జంబులు కుమారుడు శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు, ప్రవీణ్, శ్రీకాంత్, సాయి, ఆంజనేయులు, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న హత్ సే హత్ జోడో అభియాన్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ యొక్క సందేశాన్ని మరియు వరంగల్ డిక్లరేషన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని డీసీసీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హత్ సేహత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు చిక్కుడు వంశీ కృష్ణ ముఖ్య అతిథిగాహజరై కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వంగూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌గౌడ్, చారకొండ మండల అధ్యక్షులు బాలరాంగౌడ్, జూపల్లి సర్పంచ్ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : తహసీల్దార్

**వెల్దండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు. వెల్దండ మండలం చెరుకూరు రెవెన్యూ శివారు పరిధిలో పట్టుబడిన మట్టి టిప్పర్‌కు శుక్రవారం పదివేల రూపాయల జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పలు వివాహ వేడుకలు హాజరైన బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్

**అలంపూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన కొల్లె మద్దిలేటి కుమార్తె (గీత, హరిబాబు)ల వివాహానికి అలంపూర్ బీఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మానవపాడు మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఆశన్న కుమార్తె వివాహానికి బిజ్వారంలోని ఎంబి చర్చిలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరెందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లోకారెడ్డి, ఆనంద్, మద్దిలేటి, పెద్ద మద్దిలేటి, చిన్న మద్దిలేటి, తిరుమలేష్, పురుషోత్తం, హుస్సేన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఘనంగా వాటరింగ్ డే



**దేవరకద్ర, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలలో నాటిన మొక్కలకు గ్రామ నాయకుడు కిషన్‌రావు, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని పట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కిషన్‌రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను అందరు బాధ్యతగా గుర్తించాలన్నారు. మొక్కలు పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# కన్నుల పండుగగా తిరు కళ్యాణ మహోత్సవం





గరుడ సేవలో స్వామివారి పల్లకిని మోస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంజనగిరి క్షేత్ర గట్టుకాడిపల్లిలో శ్రీలక్ష్మి అలర్మేల్‌మంగా సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని గరుడ సేవలో స్వామి వారి పల్లకిని స్వయంగా భుజాలపై ఎత్తు కొని ఊరేగింపులో పాల్గొన్నారు. వేద పండితులు మంత్రి నింజన్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఆలయంలోకి ఘన స్వాగతం పలికారు. గరుడ వాహనంపై స్వామి వారి అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు ఆలయంలో బస చేశారు. శుక్రవారం తెల్లవారుజామున కల్పవృక్ష వాహనంపై స్వామి వారిని ఊరేగించి ఆలయంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవానికి మంత్రి నిరంజన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరు కల్యాణ మహోత్సవం అనంతరం స్వామి వారిని ఊరేగించారు. భక్తులు భక్తి తన్మయత్వంలో స్వామి వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో మహాన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, సీఎస్ఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, వనపర్తి వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలీశ్వర్‌రెడ్డి, మాజీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్ దేవేందర్, సతీష్, టీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు,

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్స్ మంజూరు చేయాలి



నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్స్ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని మున్సిపల్ అధికారి మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 సంవత్సరాల కాలంలో కేవలం కొద్ది మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆర్.శ్రీనివాసులు, యాదయ్య, రామయ్య, అశోక్, అంతటి కాశన్న, సత్యనారాయణ, సీపీఎం నాయకులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిలో:** కల్వకుర్తి పట్టణంలో గత 5 సంవత్సరాల క్రితం 250 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టిందని, అర్హులైన పేదవారిని గుర్తించి డబుల్ బెడ్‌రూమ్స్ అందించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆయా శాఖల అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్స్‌ను పేదలకు అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, చిలుక బాల్‌రెడ్డి, పర్వతాలు, వెంకటయ్య, ఎపీ మల్లయ్య, బాలస్వామి, జగన్ తదితరులు ఉన్నారు.

# డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

● ఎంటిఓ, ఆర్ఐ కృష్ణయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ట్రెనింగ్ సెంటర్ ఎంటిఓ ఆర్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు, పెట్రోల్ కార్స్ ఇంచార్జిలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని వాహనానికి జిపిఎస్ కనెక్ట్ చేయడం జరిగిందని వాహనాన్ని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపరాదని ప్రతిరోజు ఉదయం కంప్యూటర్ ఆధారంగా వాహనాల పెట్రోలింగ్ రూట్‌ను చెక్ చేయడం జరుగుతుందని లేని ఎడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషనల్‌లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించు కోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరు నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ టీమ్ శ్రీనివాసులు, రమేష్, జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లు, పెట్రోల్ కార్స్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

### తెలంగాణ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని, బిజెపి జెండాను కోరుకుంటున్నారు : బిజెపి నాయకులు



బిజెపి నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

**గండీడ్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండల అధ్యక్షులు ప్రభునాయక్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మారుతి కిరణ్ మాట్లాడుతూ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికి ధన్యవాదాలు తెలి యజేశారు. నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన తిరుగుదాం, ప్రజల సమస్యలు తెలుసుకుందాం, ప్రజలతో మమేకమై కార్యకర్తలకు, ప్రజలకు తోడుగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేద్దామన్నారు. నిజమైన బంగారు తెలంగాణ బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలియ జేద్దామని తెలుపుతూ ప్రతి ఒక్కరు పరిగి గడ్డపై తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ఘనపూర్ వెంకటయ్య, మండల ఇంఛార్జి కిష్ట్యానాయక్ మాట్లాడుతూ మండలంలో అన్ని బూత్ కమిటీలు పూర్తి చేసి, శక్తి కేంద్రాల వారిగా కార్నర్ మీటింగ్ పెట్టి ప్రతి ఇంటికి కమలం పువ్వు గుర్తు ప్రజలకు తెలియజేయాలన్నారు. మండలంలో ఉన్న ప్రధాన సమస్యపై పోరాటం చేసి ప్రజలలో కలిసి పని చేయాలని, కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, మాజీ బిజెవైఎం జిల్లా కార్యదర్శి మైపాల్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు నరహరిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బిజెవైఎం నాయకుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శులు మల్కయ్య, బాలరాజ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు గంగ్యానాయక్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కావలి నర్సయ్య, శక్తి కేంద్రం ఇంఛార్జి గొడుగు రాములు, నాయకులు వడ్డెవెంకటయ్య, జిన్నారంవెంకటయ్య, ఆశన్న గౌడ్, రవికాంత్‌రెడ్డి, బూత్‌అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గుట్టల్లో స్థలాలు ఆక్రమించి ప్రభుత్వ బోర్లు వేసుకోలేదు

● అగ్రిగోల్డ్ భూమి వారు వేసిన పార్కు ఆక్రమించుకోలేదు

● అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రిజిస్ట్రేషన్ ఆఫీస్ స్థలం ప్రజల అభిప్రాయం ప్రకారం వనపర్తిలోనే ఉంటుందని మాచ ఇచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే మాట కోసం ముందుకొచ్చిన కౌన్సిలర్లకు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలోని గుట్టల్లో స్థలాలు ఆక్రమించి ప్రభుత్వ బోర్లు వేసుకోలేదని అగ్రిగోల్డ్ భూమి వారు వేసిన పార్కు ఆక్రమించుకోలేదని ఆయన అన్నారు. అచలపక్ష ఐక్యవేదిక తమ సొంత లబ్ది కోసం కాకుండా ప్రజల కోసమే పోరాడుతుందని ప్రజల కోసం పోరాడితే స్పందించే నాయకులు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. అభివృద్ధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని చేసి నిరూపిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి కొనియాడారు. వనపర్తిలో కొందరు తమ స్థాయిని తగ్గించుకోని మాట్లాడితే వారి విజ్ఞతకే వదిలేస్తామని ప్రజలు అంతా గమనిస్తారని భయపెడితే భయపడిపోమని అన్నారు. మా గురించి విమర్శించే వారికి పరోక్షంగా చెబుతున్నామని తమలో తమకు ఉన్న విభేదాలకు కాకుండా ప్రజల కోసమే పనిచేయాలని కోరారు. ప్రజలు గెలిపించింది ప్రజలకు సేవ చేయాలని వర్గ విభేదాలు విడిచిపెట్టాలపి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, టీడీపీ పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, ఎంమ్మార్పీఎస్ రాజనగరం రాజేష్, బీజేపీ సూగూరు రాము, కైలాష్, భాను పాల్గొన్నారు.

# రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



**అడ్డాకుల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆంజనేయులు, మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయన్న గౌడ్, మండల కోఆప్షన్ ఖాజాగోరి, కందూరురమేష్ గౌడ్, బొద్దు రమేష్, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత

### -సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న సీపీఎం నాయకులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టిన బడ్జెట్ లాగా ఉందని, ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు అన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ బడ్జెట్ పత్రులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వెనుకబడిన నాగర్‌కర్నూల్ జిల్లాకు ఏ మాత్రం ప్రయోజనం లేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు 75 ఏళ్ల స్వాతంత్ర్య కాలంలో కూడా ఇప్పటి వరకు ఈ ప్రాంత ప్రజల రైల్వేలైన్‌కు నోచుకోకపోవడం పాలకుల యొక్క చేతగానితనమని ఆయన అన్నారు. కేంద్ర బడ్జెట్‌లోకి ఉపాధి హామీ పథకానికి నిధుల కొరత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎంజిల్లా నాయకులుఆంజనేయులు, మల్లయ్య, బాల్‌రెడ్డి, బాలస్వామి, ఆంజనేయులు, గోపాల్, బాలయ్య, జగన్ తదితరులు ఉన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న వనపర్తి శేఖరయ్య దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** శ్రీశైల ఉత్తర ద్వారమైన శ్రీ ఉమ మహేశ్వర దేవ స్థానంలో అచ్చంపేట గ్రామానికి చెందిన వనపర్తి శేఖరయ్య, జయమ్మ, వారి కుమారులు వేణుగోపాల్, కళ్యాణి, శ్రీనివాస్, స్వప్నలు శుక్రవారం ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు నిత్యన్నదానానికి ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్‌కు రూ.1,00,116ల విరాళాన్ని వనపర్తి శేఖరయ్య దంపతులు విరాళం అందించారు. నిత్యం భక్తులకు అందించే నిత్యాన్నదాన కార్య క్రమంలో తమ వంతు సహాయంగా విరాళంఅందించినట్లు తెలిపారు. విరాళం అందజేసిన వనపర్తి శేకరయ్య కుటుంబ సభ్యులను ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి



ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించకపోతే ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరవధిక దీక్షకు పూనుకుంటామని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీడీఓ కోటేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల వేతనాలు ఇవ్వకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లాఉపాధ్యక్షులు తిరుపతయ్య, వెంకటస్వామి, కృష్ణయ్య, తిరుపతయ్య, బాలస్వామి, బంగారయ్య, వెంకటయ్య, నరసింహ, బాలయ్య ఉన్నారు.

## ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలి



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

**ఇటిక్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామ సమీపంలో ఉన్న ఎన్ఎస్ఎస్ ఫ్యాక్టరీ కంపెనీ నుండి వెలువడే కాలుష్యం వల్ల గ్రామంలోని చాలా మందికి రోగాలు వచ్చి ఆసుపత్రుల పాలవుతున్నారని అలాగే పక్క గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని కాలుష్యాన్ని బయటకు రాకుండా ఆపాలని శుక్రవారం కొండేరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి గ్రామ యువకులు, గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఆ ఫ్యాక్టరీ వల్ల కొన్ని సంవత్సరాల పాటు ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాలలో ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం వల్ల మా గ్రామమే కాక పక్క గ్రామమైన జింకలపల్లి, అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని యాజమాన్యంపై చర్య తీసుకుని కాలుష్యం బయటకు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలి

**వీపనగండ్ల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** ఇంటి స్థలం ఉండి నిర్మాణం చేసుకుంటున్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, తెలంగాణ రైతు సంఘం, సీఐటీయు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుపేదలైన వారికి ఇంటి స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని వీపనగండ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎంఆర్ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామపంచాయితీ పరిధిలో ఇల్లు, ఇంటి స్థలాలు లేక వందలాది మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని చిన్న చిన్న ఇండ్లలో రెండు మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు రూ.5లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేని వారికి స్థలం, డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌లో ఎక్కువ బడ్జెట్ కేటాయించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, సీఐటీయు మండల నాయకులు ఆశన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, నవీన్, రైతులు వెంకటయ్య, వెంకటరెడ్డి, రాములు, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ఓ కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

